## ఓపెన్ యూనివర్సిటీలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభం..

కాశీబుగ్గ, జూలై 22 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో 2023–24 డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభమైనట్లు కో ఆర్డినేటర్ డాక్టర్ ఏ ధర్మారెడ్డి, సీకేఎం ప్రిన్సిపాల్ జీ శశిధర్‌రావు శనివారం ఒక ప్రకటలో తెలిపారు. దేశాయిపేట్‌లోని సీకేఎం కళాశాలలో ఇంటర్, ఓపెన్ ఇంటర్, రెండు సంవత్సరాల ఐటీఐ, డిప్లొమా పూర్తి చేసిన ఆసక్తి గల వారు ఈ నెల 31లోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. సంబంధిత సర్టిఫికెట్లతో సహాయ కేంద్రానికి వచ్చి వెరిఫికేషన్ చేసుకుని నిర్ధారించిన ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించి అడ్మిషన్ పొందాలన్నారు. వివరాలకు సహాయ కేంద్రానికి గాని ఫోన్ నంబర్ 7382929618ను సంప్రదించాలని సూచించారు.

## మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్ పటేల్


మందా శ్రీనివాస్

కరీమాబాద్, జూలై 22 : మున్నూరుకాపు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా కరీమాబాద్ లక్ష్మీనగర్‌కు చెందిన మందా శ్రీనివాస్ పటేల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మందా శ్రీనివాస్ పటేల్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కుల బాంధవుల సహాయ సహకారాలతో మున్నూరుకాపు సంఘం అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సంఘం ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం


బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న మోతీలాల్‌నాయక్

కాశీబుగ్గ, జూలై 22: నగరంలోని కాశీబుగ్గ సొసైటీ కాలనీ ప్రాంతానికి చెందిన దిడ్డి రాములు (58) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. కాగా, విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎస్టీసెల్ రాష్ట్ర నాయకుడు భూక్యా మోతీలాల్‌నాయక్ బాధిత కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. అనంతరం రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. మృతుడికి భార్య మంజుల, కుతురు సౌమ్య ఉన్నారు.

## నూతన కార్యవర్గం


మున్నూరుకాపు సంఘం నూతన కమిటీ బాధ్యులు

ఖిలావరంగల్, జూలై 22 : వరంగల్ జిల్లా మున్నూరుకాపు సంఘం నూతన కార్యవర్గాన్ని ఖమ్మం రోడ్డులోని శాంతినగర్‌లో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మంద శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా ఉప్పుల సురేందర్, గాజుల సుమన్, ప్రధాన కార్యదర్శులుగా కొప్పుల క్రాంతి, తోట సురేశ్, ఆకుతోట రాజు, సంయుక్త కార్యదర్శులుగా సత్తు శివప్రసాద్, రామంచి మధు, పొన్నం వెంకటేశ్వర్లు, సిరంగవి రమేశ్ కుమార్, కోశాధికారిగా దయాసాగర్, కార్యవర్గ సభ్యులుగా ఆకుతోట శివ, ఆడుప కిరణ్, మడ్లపెల్లి నరేశ్, బీ బద్రినాథ్‌తో పాటు మరి కొంత మందిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కొత్త దశరథం, పుప్పాల రజినీకాంత్ పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేయాలి

నర్సంపేట, జూలై 22 : పద్మశాలీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ వీఎం జయుడు అన్నారు. శనివారం తన పుట్టినరోజు సందర్భంగా మార్కండేయా కాలనీ అభివృద్ధి కమిటీకి ఫర్నీచర్‌ను విరాళంగా అందజేశారు. అనంతరం కాలనీలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీల అభివృద్ధి కోసం తనవంతు సాయం చేస్తామన్నారు. అనంతరం మార్కండేయ కాలనీలో కేక్‌కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. పద్మశాలీ సేవా సంఘం పట్టణాధ్యక్షుడు రుద్ర ఓంప్రకాశ్, డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షుడు పెండెం శివానంద్, గౌరవ అధ్యక్షుడు బాల్నె సర్వే శం, ఉపాధ్యక్షుడు ఆడెపు కొమ్మాలు, కార్యదర్శి బాల్నె సుభాష్, కాలనీవాసులు పాల్గొన్నారు.

# సంఘ్ పరివార్ కుట్రలో భాగమే మణిపూర్ హింస

**ఎంసీపీఐ(యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్**



వరంగల్ చౌరస్తా : నల్లజెండాలతో నిరసన తెలియజేస్తున్న న్యూడెమోక్రసీ నాయకులు

వరంగల్ చౌరస్తా, జూలై 22 : దేశంలో మతోన్మాద రాజకీయాలు చేయడానికి సంఘ్ పరివార్ చేస్తున్న కుట్రలో భాగమే మణిపూర్ హింసాకాండ అని ఎంసీపీఐ(యూ) జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేశ్ అన్నారు. శనివారం వరంగల్ పోస్టాఫీస్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కండ్లకు గంతలు కట్టుకుని రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండకు నైతిక బాధ్యత వహిస్తూ మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి, కేంద్ర హోంశాఖ మంత్రులు రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మణిపూర్‌లో హింస పేట్రేగి పోతున్నా మోదీ మౌనం వహించడం వెనుక ఆంతర్యాన్ని ప్రజలు అర్థం చేసుకోగలరన్నారు. కేంద్ర అనుసరిస్తున్న తీరుకు ప్రజాసంఘాలు నిత్యం తమదైన రీతిలో ప్రజా ఉద్యమాన్ని చేపట్టనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్, నగర కార్యదర్శి సుంచు జగదీశ్వర్, జిల్లా కమిటీ సభ్యులు ఐతం నగేశ్, నగర నాయకులు శరత్‌బాబు, గోవర్ధన్ పాల్గొన్నారు.

**న్యూ డెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా..**

మణిపూర్ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి జరుగుతున్న హింసాకాండకు కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ న్యూడెమోక్రసీ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేశారు. శనివారం వరంగల్ హెడ్ పోస్టాఫీస్ సెంటర్‌లో న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆరెల్లి కృష్ణ, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గంగుల దయాకర్ పాల్గొని మాట్లాడారు. హింసాకాండను కేంద్ర ప్రభుత్వం సృష్టిస్తున్నదని ఆరోపించారు. ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి ప్రతాప్‌రెడ్డి, పీవైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుకంటి రాజేందర్, మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వర్‌రావు, ఐఎఫ్‌టీయూ నాయకులు గన్నారం రాజేందర్, జయబాబు, సుమన్, హరిబాబు,మధు, ఎండీ అక్బర్ పాల్గొన్నారు.

**కఠినంగా శిక్షించాలి..**

కాశీబుగ్గ: మణిపూర్‌లో గరిజన బిడ్డ కుకీ మహిళపై చేసిన అఘాయిత్యాలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు మంద శ్యాం డిమాండ్ చేశారు. శనివారం కాశీబుగ్గ జంక్షన్‌లో బీఎస్పీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే నిందితులకు ఉరి శిక్ష విధించిన తర్వాతనే బీజేపీ నాయకులు తెలంగాణలో అడుగు పెట్టాలన్నారు. మణిపూర్‌లో గరిజన బిడ్డ కుకీ మహిళపై జరిగిన అఘాయిత్యం స్త్రీ జాతికే అవమానకరమన్నారు. ఈ కార్యక్రమంలో అడ్లూరి పద్మ, రాజేశ్వరి, కన్నం సునీల్, జన్ను అనిల్, మదారపు రవికుమార్, పుష్పతలయ, వేణుగోపాల్, శ్రీకాంత్, రాజు, గౌస్, జన్ను భరత్, రఫీ, ప్రణయ్, దినకరన్, వెంకటేశ్, కిశోర్, వంశీ పాల్గొన్నారు.


కాశీబుగ్గ చౌరస్తాలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

**పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో..**

నగరంలోని కాశీబుగ్గ జంక్షన్‌లో వరంగల్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్‌లో జరిగిన సంఘటనపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పాస్టర్స్ అధ్యక్షుడు నర్మెట్ట ప్రేమ్‌కుమార్, పాస్టర్లు ఇసంపెల్లి అబ్రహం, మంద కుమార్, ఏలియా, జేమ్స్, పీ సీతయ్య, సుమన్, జనార్దన్, యోబు, జూపాక యాకోబు, కరుణాకర, జేకే ప్రభాకర్, జాన్‌మార్క్, ఆరోగ్యం, నవీన్, విల్సన్ సందెల లాజర్ పాల్గొన్నారు. అలాగే టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో కాశీబుగ్గ చౌరస్తాలో నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోగేశ్వర్, తాటికాయల కుమార్, వెంకట్‌రెడ్డి, పూజారి మనోజ్, జేస్వామి, గోవిందరావు, నర్సింహులు, అజయ్‌బాబు, పూర్ణచందర్, రమేశ్, అశోక్, దినేశ్, కనకస్వామి, రవీందర్, ఆదిరెడ్డి, సదానందం పాల్గొన్నారు.

# పండ్ల తోటల సాగుపై దృష్టి పెట్టాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కళావతి

**ఎంపీపీ కళావతి**

నర్సంపేట రూరల్, జూలై 22 : అన్ని గ్రామాల రైతులు పండ్ల తోటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీపీ మోతె కళావతి సూచించారు. శనివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ, హార్టికల్చర్, సెరీకల్చర్, ఈజీఎస్ శాఖల పథకాల పనితీరుపై అన్ని గ్రామాల సర్పంచ్‌లు, కార్యదర్శులు, ఎంపీటీసీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ పండ్ల తోటల సాగుకు ప్రభుత్వం రైతులకు ప్రత్యేక రాయితీలను కల్పిస్తుందన్నారు. వాటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పండ్ల తోటలు సాగు చేసి రైతులు అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అంబాల శ్రీనివాసరావు, ఎంపీవో అంబటి సునిల్ కుమార్‌రాజ్, మండల వ్యవసాయ అధికారి కృష్ణకుమార్, హార్టికల్చర్ అధికారిణి జ్యోతి, ఏపీవో ఫాతిమా మేరీ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యదర్శులు తదితరులున్నారు.


మొక్కలు నాటుతున్న నాయకులు

## మొక్కలు నాటిన బీఆర్ఎస్ నాయకులు

కరీమాబాద్, జూలై 22 : రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ పుట్టిన రోజు సందర్భంగా శనివారం 41వ డివిజన్ విశ్వనాథకాలనీలో బీఆర్ఎస్ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకుడు కర్నె రవీందర్ మాట్లాడుతూ బోయినపల్లి వినోద్‌కుమార్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భరత్, సంజీవ్, సతీశ్ శర్మ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనుల పరిశీలన..

చెన్నారావుపేట, జూలై 22 : మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనులను నర్సంపేట డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు శనివారం పరిశీలించారు. మండల కేంద్రంలో కార్యదర్శి రాజేందర్‌కు బ్లీచింగ్ పౌడర్ బ్యాగులను అందజేశారు. ఎంపీవో శ్రీధర్ రాజు ఆధ్వర్యంలో మండలంలోని ఖాదర్‌పేట, కోనాపురం గ్రామాల్లో ప్రజలకు పండ్ల మొక్కలను అందజేశారు. గ్రామాల్లో కాల్వలను శుభ్రం చేశారు. నీరు నిల్వ ఉండె ప్రాంతాల్లో దోమల నివారణ మందులను పిచికారీ చేశారు. అలాగే గ్రామాల్లో చెత్త సేకరణ పనులను నిర్వహించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో డీఎల్‌పీవో వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కార్యదర్శులతో పారిశుద్ధ్య పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.


ఎంపీడీవో కార్యాలయం సమావేశంలో మాట్లాడుతన్న డీఎల్‌పీవో